# Dr. B.R.R. Govt Degree College

Jadcherla, Mahabubnagar

## Department Of Telugu

## Students' Group Project Work

## 2021 -2022

## TOPIC: Vachana Kavithalu(Modern Poetry)

Scanned with OKEN Scanner

## Dr. B. R. R. Government Degree College, Jadcherla, Mahbub Nagar

# Department of Telugu

## Certificate

Academic year 2021 - 22 Project work prescribed for BA / BCom / B.Sc first / second / third year students - **TOPIC: Vachana Kavithalu(Modern Poetry)**

The advice of the supervisor , completed and submitted as per instructions.

| S. No | Admission No | Name Of the Student | Group | Sign |
|---|---|---|---|---|
| 1 | 20033006405501 | A.Aravind | B.com CA T/M IInd | Aravind |
| 2 | 20033006405502 | A.Jyothi | ,, | Jyothi |
| 3 | 20033006405503 | A.Chandrashekar | ,, | Chandrashekar |
| 4 | 20033006405504 | B.Nandini | ,, | Nandini |
| 5 | 20033006405505 | B.Sony | ,, | [illegible] |
| | | | | |

This is to certify that these students have completed the above project work as a team

Supervisors

(Bala రాజు)

DLC

Head of the Department

Principal

PRINCIPAL
Dr.B.R.R. Government Degree College
Jadcherla

Scanned with OKEN Scanner

19. Name of the Project : TOPIC: Vachana Kavithalu(Modern Poetry)

**No of students Participated: 5**

## Project requirement:

**Knowing about text poem is useful because of this, text poet knows how to write poetry in text form. Through writing poetry, one learns how the brain matures. Likewise, a good understanding of society is raised.**

## Clarification of project objectives:

- Knowing what a free verse
- To learn about the origin of free verse
- To know about free verse
- To learn about unique Style of free verse
- To know the use of free verse

## Project outcome:

Learn about the origin of writing poetry. KundurthiAnjaneylu's movement was learned about. In the affairs of the common people, it has been known how much luck can reach the people without any rules. This project helped us to write text poems too. A textual poem is very useful for direct questions towards society.

Scanned with OKEN Scanner

# వచన కవిత

**ఉపోద్ఘాతము :-**

"Free verse" అనే ఆంగ్ల పదానికి సమానార్థకం-గా తెలుగులో "వచన కవిత" అని పిలుస్తున్నాం. 1930ల తర్వాత తెలుగు కవిత్వ బహిరంగ్యతలో వచ్చిన మార్పు వచన కవిత్వం అని కడియాల రామమోహనరాయ పేర్కొన్నారు. "వచన కవిత" అనేక పేర్లతో వ్యవహరించబడుతూ వచ్చింది. "వచన పద్యం", "వచన గేయం", "వచన గీతం", "వచన గీతిక", ముక్తచ్ఛందం, "స్వచ్ఛంద కవిత", 'స్వేచ్ఛా కవిత' ఇలా ఎన్నో పేర్లు ఉన్నప్పటికి 'వచన కవిత' అనే సరళమైన మాట స్థిరపడింది.

అధికంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. దీనిని ఒక ఉద్యమంగా నడిపింది. కుందుర్తి ఆంజనేయులు. ఈ కారణంగా ఆయనను "వచనకవితా పితామహుడు" అని గౌరవిస్తాం.

## వచన కవిత- నిర్వచనాలు :-

"ఛందోరహితమైన కేవలం వచనంలో భావాలు ప్రధానంగా పలికే కవిత్వానికి వచన కవిత్వమని స్థూలంగా నిర్వచనం చెప్పవచ్చు". అని ఆరిపిరాల విశ్వం భావించాడు.

"ఏ నియమమూ లేకుండా శుద్ధ వచనాలు లయాత్మకంగా మార్చినచో అది వచన గేయమగును" అన్నాడు. సి. నారాయణ రెడ్డి. "వచనం కవితామయంగా ఉంటే, ఆ రచన వచన కవిత్వం" అంటాడు." సర్దేశాయి తిరుమలరావు"

"చురుకైన ఆవేశాన్ని, సాంద్రతరమైన అనుభూతుల ఒత్తిడిని, సూక్ష్మతమైన భావనను అనువదించడానికి కవిత (వచన కవిత) తన స్థానాన్ని ప్రత్యే-

Scanned with OKEN Scanner

[illegible] బాలగంగాధర తిలక్. ఈ నిర్వచనాలు ఛందస్సు లేకపోవటం, నియమం లేకపోవటం అనే వాటితో పాటుగా లయాత్మకంగా ఉండటం, కవితామయంగా ఉండటం గురించి ప్రస్తావిస్తున్నాయి. అలాగే ఆవేశం, అనుభూతుల ఒత్తిడి, సూక్ష్మభావ ప్రకటన, సాంద్రత, గాఢతల గురించి కూడా చెబుతున్నాయి. మనం ఎన్ని నిర్వచనాలు చూసినా నిర్వచన పరిధిలోకి లొంగకుండా మిగిలిపోయే అంశాలు ఎన్నో ఉంటాయి. వచన కవిత విషయంలో ఇది మరీ ఎక్కువగా ఉంటుంది. వచన కవిత అనిబద్ధంగా ఉంటాయి. ఏ నిబంధనలూ లేనిది వచన కవిత.

## వచన కవిత్వం - చరిత్ర :-

వచన కవితకు ఆద్యుడిగా శిష్ట్లా ఉమామహేశ్వరరావును చెప్తారు. 1930ల నుంచి ఆయన రాసిన కవిత్వం 1938లో 'విష్ణుధనువు', 'నవమి చిలుక'గా వెలువడ్డాయి. తన కవిత్వాన్ని ప్రహ్లాద కవిత్వమని పేర్కొన్నాడు. 1939లో పఠాభి 'ఫిడేలు రాగాల డజన్'ను ఆరుద్ర మొదటి వచన కవితా గ్రంథంగా గుర్తించాడు. "నా వచన పద్యాలనే దుడ్డుకర్రలతో పద్యాల నడుములు విరగదంతాను" అని సంచలనం సృష్టించాడు. 1944లో బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురు మూడేసి కవితల చొప్పున "నయాగరా" అనే వచన కవితా సంకలనాన్ని ప్రచురించారు. 1949లో ఆరుద్ర రచించిన "త్వమేవాహమ్" వెలువడింది.

వచన కవితకు శ్రీశ్రీ అభ్యుదయ దృక్పథాన్ని జోడించాడు. శిష్ట్లా, పఠాభి, శ్రీ రంగం నారాయణబాబు, ముద్దుకృష్ణ, శ్రీశ్రీ వచన కవితకు పునాదులు వేశారు.

Scanned with OKEN Scanner

తదితరులు వచన కవిత్వ అభివృద్ధికి, విస్తరణకు దోహదం చేసారు. వర్తమానంలో ఎందరో యువకవులు వచన కవితా వైవిధ్యానికి కొత్తదారులను వేస్తున్నారు.

## వచన కవితా సృజన - ప్రేరణ :-

వచన కవితకు నియమ నిబంధనలు ఏమీ లేవు. కవి తాను తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని నిత్య పరిశీలన చేస్తుంటాడు. ప్రతిస్పందిస్తూ ఉంటాడు. తాను చూసే ప్రపంచంలో అన్యాయం అసమానత, పేదరిక, దోపిడీ, హింస, దౌర్జన్యం, ఆకలి, నిరుద్యోగం లాంటివి ఉండవచ్చు. కవికి సంవేదన ఉంటుంది. దాని కారణంగా తాను ఉద్వేగం ఉంటుంది. అనుభూతి ఉంటుంది. ప్రశ్నించే తత్వం ఉంటుంది. ప్రతిఘటించే స్వభావం ఉంటుంది. దాని కారణంగా తాను అందరిలాగా చూస్తూ ఊరుకోడు, అతను సమాజంలో జరిగేవాటిని గురించి కలత చెందుతాడు. బాధపడతాడు. సమాజం ఉన్నతంగా, మనుషులు ఉత్తమంగా ఉండాలని ఆకాంక్షిస్తాడు. అలా వెల్లడించడానికి ప్రతి కవికి తనదే అయిన పద్ధతి ఉంటుంది. కవి తన భావోద్వేగాలను తెలిపే లేదా ప్రకటించే విధానాన్ని అభివ్యక్తి అని అంటాం. ఇప్పుడొక కవితను పరిశీలిద్దాం.

ఒక చోట హింస చెలరేగింది. అది అన్నివైపులకూ పాకింది. హింసకు కారణం కుల వివక్ష కావచ్చు. మత వివక్ష కావచ్చు. ఆ హింస సామాజిక సామరస్యాన్ని భంగపరచింది. మనుషుల మధ్య వైషమ్యాలను పెంచింది మనసులలో మానవత్వాన్ని రూపుమాపింది. ఈ హింసకు లోనైనవారి గురించి ఆవేదన చెందుతున్నారు ప్రముఖ ఒరియా కవి పేరు రమాకాంత రథ్.